www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 25 మార్చి 2025



బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్పీ


ఎస్పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: దేశంలో ఐపిఎల్ క్రికెట్ ప్రారంభమైన నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలాపాలు పెరిగే అవకాశముండటంతో బెట్టింగ్‌కు పాల్పడే వారిపై, నిర్వహించే వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు హెచ్చరించారు. ఎస్పీ మాట్లాడుతూ బెట్టింగ్ వల్ల అనేక మంది ఆర్థికంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతూ కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. కొన్ని కేసుల్లో తీవ్ర ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకునే స్థితికి చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పోలీసులు క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే గ్యాంగ్‌లపై ప్రత్యేక నిఘా పెట్టారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బెట్టింగ్ నిర్వహణ, ప్రోత్సాహించడం, పాల్గొనడం నేరమని బెట్టింగ్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రజలందరూ క్రికెట్‌ను కేవలం ఒక క్రీడగా ఆస్వాదించాలి, కానీ బెట్టింగ్ మాయలో పడకూడదని లాభాలు వస్తాయని నమ్మి బెట్టింగ్ మాఫియా వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, బెట్టింగ్ ముఠాల చేతిలో మోసపోయిన వారు ఫిర్యాదు చేస్తే నిందితులపై కేసు నమోదు చేస్తామన్నారు. బెట్టింగ్ సంబంధిత సమాచారం అందించిన వారి గోప్యతను కాపాడుతామని, నేరస్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించి సమాచారం ఉంటే వెంటనే డయల్ 112, చిత్తూరు పోలీస్ వాట్సాప్ నంబర్ 9440900005కు, స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

మండుటెండల్లోనే పనులు

కరువైన కనీస సౌకర్యాలు..

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి):

గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఆదరువుగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం క్రమేపీ నీరుగారుస్తోంది. ఇందులో పనిచేసే కార్మికులకు ఉన్న అరా..కోరా.. సౌకర్యాలను సైతం కేంద్ర ప్రభుత్వం లాగేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం సైతం వేసవిలో ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలైన నీరు, నీడ, మజ్జిగ అందజేత వంటి సౌకర్యాలు కల్పించాలని ఉపాధి చట్టం చెబుతుంది. అయితే క్షేత్రస్థాయిలో ఉపాధి కూలీలు పనిచేసే చోట ఎక్కడ గాని కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో మండల స్థాయి ఉపాధి అధికారులు అమలు చేయడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


బొబ్బలెక్కిన చేతులను చూపుతున్న మండలంలోని ఉపాధి కూలీలు



వేసవి నేపథ్యంలో జిల్లాలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఉపాధి కూలీల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తుండడంతో పనిప్రదేశాల్లో సౌకర్యాల కల్పనపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఎండలు మండుతున్నాయి రానున్న రెండు నెలల్లో ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఎండలు అదే తీవ్రత. కూలీలకెళ్లితేనే ఇల్లు గడిచే పరిస్థితి. ఉపాధి కూలీలు పనిచేసే చోట నిలువ నీడ లేక తాగేందుకు నీరు లేక నేల గట్టిగా ఉండడంతో గుణపంతో తొవ్వుతుంటే చేతులకు బొమ్మలు వస్తున్నాయి. బొబ్బలు వచ్చిన మరుసటి రోజు ఉపాధి కూలీలు పనులకు వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి కనిపిస్తుంది.

జిల్లాలో వేసవికాలం దృష్ట్యా కూలీలందరికీ సరిపడే వ్యవసాయ పనులు లేవు. జిల్లాలో 31 మండలాలు 700 గ్రామపంచాయతీలు ఉన్నాయి. జిల్లాలో ఉపాధి జాబ్ కార్డులు 2.69 లక్షల కార్డులు ఉన్నాయి. ఉపాధి కూలీలు 4.82 లక్షల మంది ఉన్నారు. ఇందులో 3.64 లక్షల మంది ఉపాధి పనుల్లో వారికి అవసరమైన సందర్భంలో పనులు చేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలు 100 రోజులు పూర్తిచేసిన కుటుంబాల సంఖ్య 19,617. చిత్తూరు జిల్లాలో ఉపాధి కూలీలు బిల్లులు వేజెస్, మెటీరియల్ బిల్లుల సంబంధించి 139.41 రూపాయలు ఖర్చు పెట్టినట్లు అధికారిక నివేదికలు చెబుతున్నాయి. జిల్లాలో ప్రస్తుతం ప్రతిరోజు పదివేలకు పైగా ఉపాధి కూలీ పనులకు హాజరవుతున్నారు. ఉపాధి పని ప్రదేశాలలో వడదెబ్బ తగిలి ఎటా కూలీలు తీవ్ర అస్వస్థకు గురవుతున్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2025-26 కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. అప్పుడు ఉపాధి కూలీల సంఖ్య ఒక్కసారిగా పెరుగుతుంది. ఉపాధి కూలీలు, భోజనం చేయడానికి అలసటగా ఉన్నప్పుడు సేద తీర్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం గతంలో టెంట్లు పంపిణీ చేస్తుండేది. గత కొనేళ్లగా ప్రభుత్వాలు ఆ పంపిణీనే మరిచిపోయింది. కూలీలకు చిన్నచిన్న గాయాలైనప్పుడు లేదా శరీరంలో నీటిశాతం తగ్గినప్పుడు ప్రథమ చికిత్స చేయడానికి ప్రభుత్వం వ్యాట మెడిసిన్ కిట్లు పంపిణీ చేసేది. ఈ కిట్లో బ్యాండేజ్ దూది అయోడిన్ సీసా వైరస్ ప్యాకెట్లు కొన్ని మాత్రలు ఉండేది. 2015-16 నుంచి ఈ పంపిణీ నిలిచిపోయింది. వీటిని పంపిణీ చేస్తే కూలీలకు గాయాలైనప్పుడు ఉపయోగపడతాయి.

కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.
-రవికుమార్, జిల్లా ఉపాధి హామీ పథక సంచాలకులు

ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చాలని మండల స్థాయి ఉపాధి హామీ అధికారులకు చెప్పాం. మెడికల్ కిట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటాం.

ఉపాధి చట్టంలోని సౌకర్యాలు కల్పించాలి
- సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు



జిల్లాలో ఉన్న ఉపాధి హామీ కూలీలకు చట్టంలో ఉన్న సౌకర్యాలు అన్ని కల్పించాలి. గత ఎనిమిదేళ్లగా ఉపాధి పనిచేస్తున్న కూలీలకు వేసవికాలంలో ఇవ్వాల్సిన మజ్జిగ, ఎండ తీవ్రతను తట్టుకోవడానికి టెంట్, మంచినీరు, పరికరాలు కల్పించకపోవడం దారుణం. అనేక మండలాల్లో యంత్రాలతో పనిచేస్తూ కూలీలకు అన్యాయం చేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యంతో యంత్రాలతో పనిచేస్తున్న ఏమాత్రం పట్టించుకోక పోవడం, కూలీలకు మస్టర్ విషయంలో అక్రమాలు జరుగుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి కూలీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి.

వైద్య మిత్రులకు కనీస వేతనాలు అమలు చేయాలి

27న చలో గుంటూరు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రవ్యాప్తంగా వైద్య మిత్రులకు కనీస వేతనాలు, ఉపాధి భద్రత కల్పించాలని దశలవారి పోరాటాలు భాగంగా సోమవారం కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో వైద్య మిత్రలు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు, వైద్యమిత్ర జిల్లా కార్యదర్శి లత మాట్లాడుతూ 17 ఏళ్లగా పని చేస్తున్న వైద్య మిత్రులకు ఉద్యోగ భద్రత లేకపోవడం దారుణమన్నారు. కేడర్ను బట్టి ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే వైద్య మిత్రులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు సమస్యలు పరిష్కారం చేయకపోవడం వలన నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ రెండు వారాలు అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈనెల 27వ తేదీ గురువారం చలో గుంటూరు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మెకు కూడా వెనకాడమని హెచ్చరించారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వైద్య మిత్రలు

వేగంగా కట్టమంచి చెరువు పనులు


పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గురజాల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు కట్టమంచి చెరువులో పూడికతీత, సుందరీకరణ పనులు వేగంగా చేపట్టాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో కలిసి చెరువును పరిశీలించారు. వేసవి నేపథ్యంలో చెరువులో పూడికతీత పనులు వేగంగా చేపట్టాలన్నారు. పూడికతీత పనులను కలెక్టర్ ఇదివరకే ఆదేశాలు ఇచ్చి ప్రారంభించడం జరిగిందని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. చెరువులో పూడిక తొలగించి వీలైనంత ఎక్కువ నీరు నిల్వ చేరేలా చూడాలన్నారు. ఇదే సమయంలో ఎన్టీఆర్ జలాశయం నీటితో కట్టమంచి చెరువును నింపడం ద్వారా చెరువు కింద బోర్లను రీఛార్జ్ చేయాలన్నారు. వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా వేగంగా చర్యలు చేపట్టాలన్నారు. చెరువు సుందరీకరణ పనులపై అధికారులతో చర్చించారు. ఇరిగేషన్ ఈఈ మురళి, డీఈ హీరాలాల్, ఏఈ హీరా పాల్గొన్నారు.

వినతుల వెల్లువ

పిజిఆర్ఎస్‌కు 299 అర్జీలు : కలెక్టర్


ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


అలసత్వం చేయకండి: ఎస్పీ

ప్రజాఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 45 ఫిర్యాదులు అందినట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. ఈకార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్పిని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, ఇంచార్జ్ అడ్మిన్ ఎస్ఆర్ రాజశేఖర్ రాజుని, డిటిసి. డిఎస్పి జె.రాంబాబుని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యమని ఎస్పీ ఆదేశించారు. మొత్తం 45 ఫిర్యాదులు అందాయి వాటి వివరాలు చీటింగ్ 2, కుటుంబ తగాదాలు 12, వేధింపులు 4, ఇంటి తగాదాలు 4, భర్త వేధింపులు 1, భూ తగాదాలు 13, డబ్బు తగాదాలు 5, చిన్నపాటి గొడవలు 1, దారి సమస్యలు 1, ఆస్తి తగాదాలు 2 ఫిర్యాదులు అందాయి.


సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

వేగంగా వినతుల పరిష్కారం

నగరపాలక కార్యాలయంలో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కమిషనర్ నిర్వహించి పి.నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. నగరపాలక పరిధిలో ప్రజలు తమ సమస్యలపై వినతులను కమిషనరుకు సమర్పించి పరిష్కరించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో అందే ప్రతి ఫిర్యాదుపై తప్పనిసరిగా క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. గతవారం అందిన వినతులపై సమీక్షించారు. ఇంజనీరింగ్ 6, రెవెన్యూ 3, టౌన్ ప్లానింగ్ 1, పబ్లిక్ హెల్త్ 1 చొప్పున మొత్తం 11 వినతులు అందాయి. సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఎంహెచ్వో డాక్టర లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్

ప్రతి అర్జీ త్వరితగతిన పరిష్కరించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేకశ్రద్ధ పెట్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పనిచేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారవేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తంగా 299 ఆర్జీలు రాగా శాఖల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 247, పోలీస్ 12, పంచాయతీ రాజ్ 4, జిల్లా విద్యాశాఖ 3, డిఆర్‌డిఏ 24, ఐసిడిఎస్ 1, మున్సిపల్ కమిషనర్ చిత్తూరు 1, సివిల్ సప్లైస్ 2, డిసిసిబి బ్యాంకు 2, విద్యుత్‌శాఖ 2, మెప్మా 1 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

రేపు నారా భువనేశ్వరి కుప్పం పర్యటన


విలేకర్ల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

ప్రజాశక్తి- కుప్పం టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి 26వ తేదీ నుండి నాలుగు రోజుల పాటు కుప్పంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రతి మూడు మాసాలకు ఒక్కసారి కుప్పంలో పర్యటిస్తానని భువనమ్మ ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఆమె ఇచ్చిన మాట ప్రకారం ఆనాటి నుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి కుప్పం విచ్చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా ఈనెల 26వ తేదీ నుండి నాలుగు రోజులపాటు కుప్పంలో పర్యటించడానికి నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా తొలి రోజు గుడిపల్లి మండలంలోని అగస్త్య ఫౌండేషన్‌లో పర్యటించి, గుడిచెంబగిరి గ్రామంలో మహిళలతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం పిఈఎస్ వైద్యకళాశాలకు చేరుకుని అనంతరం అక్కడే బస చేయనున్నట్లు తెలిపారు. రెండవ రోజు స్థానిక ప్రజల నుండి వినతుల స్వీకరణతో కార్యక్రమాన్ని ప్రారంభించి, పట్టణంలో ఇండియన్ బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు. అలాగే కడా కార్యాలయానికి చేరుకుని, పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నారని, ఆపై మండల పరిధిలోని కృష్ణదాసనపల్లి పంచాయతీలలో పర్యటించి మహిళలతో ముఖాముఖి నిర్వహించనున్నట్టు తెలిపారు. మూడవరోజు శాంతిపురం మండలం, రామకుప్పం మండలాల పరిధిలో పర్యటించి మహిళలతో ముఖాముఖి కార్యక్రమాలతో పాటు రైతులను సంప్రదించి, మల్బరీ పంటపై విచారించనున్నట్టు తెలిపారు. కుప్పం నియోజకవర్గ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటి పనులను సైతం పరిశీలించనున్నట్టు తెలిపారు. చివరి రోజున ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున సేవా కార్యక్రమాలను నిర్వహించి, తిరుగు పయనమవుతారని తెలిపారు. విలేకర్ల సమావేశంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్, మహేంద్ర, ప్రేమ్ కుమార్, విశ్వనాథ్ నాయుడు, బాబు నాయుడు, సాంబశివం, గిరి, సుబ్బు, కదిరప్ప, మనోహర్ పాల్గొన్నారు.

ఘనంగా నర్సింగ్ కళాశాల వార్షికోత్సవం


జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

ప్రజాశక్తి- కుప్పం రూరల్: కుప్పం నర్సింగ్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బిసిఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు బిసి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ బాబు రంగరాజన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నర్సింగ్ విద్యను పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓపికతో తమ వృత్తిని కొనసాగించాలని, ప్రతి విద్యార్థి ఉన్నత భవిష్యత్తును అందుకోవాలని ఆకాంక్షించారు. బిసి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడానికి కళాశాల యాజమాన్యం ఎప్పుడు ముందుంటుందని, విద్యార్థులు సైతం అవకాశాలను అందిపుచ్చుకొని, ఉత్తమవిద్యను అభ్యసించి, కళాశాలకు కీర్తిప్రతిష్టలు తీసుకురావాలన్నారు. కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ సునీల్ రాజు, ముఖ్య కార్యనిర్వాహక అధికారి సాగర్ రాజు, శాంతా నాగరాజు, కుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ విమల పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ 2025 పరీక్షకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మెగా డీఎస్సీ 2025 పరీక్షకు సిద్ధమవుతున్న బిసి, ఈడబ్ల్యూసి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమం చేపడుతున్నదని, అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ లేదా ఈడబ్ల్యూఎస్ (ఈబీసీ) కేటగిరీ వారు టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోదలచిన వారు 2025 మార్చి 10 నుండి దరఖాస్తులను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి, చిత్తూరు కార్యాలయంలో సమర్పించాలన్నారు. దరఖాస్తు సమయంలో కుల, జన్మస్థల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు టెట్ అర్హత ధృవీకరణ పత్రం సమర్పించాలన్నారు. దరఖాస్తు చివరి తేదీని త్వరలో తెలియజేస్తామన్నారు. సమాచారంకొరకు 9177429494ను సంప్రదించాలన్నారు.

సేవా ధర్మంతో కూడినదే వైద్య వృత్తి

ప్రజాశక్తి- కుప్పం రూరల్

వైద్యవృత్తి సేవాధర్మంతో కూడినదని, మానవుల జీవన గమ్యాన్ని మార్చగల శక్తి ఈ వృత్తిలో ఉందని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వి.రమణ తెలిపారు. సోమవారం ఆయన కుప్పం పిఇఎస్ వైద్యకళాశాలలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ న్యాయ, వైద్య రంగాల సమాంతర గుణాలను కలిగి ఉంటాయని, ఈ రెండు రంగాలు నమ్మకంపై నిలబడి ఉంటుందని, ఈనమ్మకాన్ని కాపాడుకుంటూ తమ వృత్తిలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 145 మంది ఎంబీబీఎస్, 84 మంది ఎండి, ఎంఎస్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ఉత్తమ విద్యార్థిగా ఎంపికైన డాక్టర్ విజయ్ కుమార్‌ను స్వర్ణ పథకంతో సత్కరించారు. గౌరవఅతిథిగా మాజీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కృష్ణ, డాక్టర్ విఎస్ఎస్ఆర్ ర్యాలీ, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సురేష్ కృష్ణమూర్తి, వైద్య కళాశాల వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలనతో స్నాతకోత్సవ కార్యక్రమంను ప్రారంభిస్తున్న దృశ్యం

10 గణితం పరీక్షకు1366 మంది హాజరు

ప్రజాశక్తి -పలమనేరు

పలమనేరు మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో భాగంగా ఐదవ రోజు గణితం పరీక్షకు 7 సెంటర్స్‌లో మొత్తం 1377 మంది విద్యార్థులకు గాను 1366 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. సోమవారం 11 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మండలంలో 7 సెంటర్స్‌లో విద్యార్థులకు ఫర్నిచర్, తాగునీరు, లైట్స్, ఫాన్స్ సౌకర్యం అందించడం జరిగింది. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ప్రశాంత వాతావరణలో పరీక్ష జరిగిందని ఎంఈవోలు లీలారాణి, బాల సుందరం తెలిపారు.

ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు బహుమతులు



ప్రజాశక్తి- పుంగనూరు: ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు ఉత్తమ సేవలందించి వారి మన్ననలు పొందాలని పుంగనూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కే.సుధాకరయ్య అన్నారు. మహిళలకు కేటాయించిన సీట్లలో వారికి ప్రాధాన్యత కల్పించి వారిని గౌరవించిన ఇద్దరు డ్రైవర్లకు సోమవారం రూ.2వేలు చొప్పున డీడీలను అందించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సేవే పరమావధిగా విధులు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈనెల రెండవ తేదీ ఉదయం పుంగనూరు- బెంగుళూరు ఆర్టీసీ బస్సు సర్వీసులో డ్రైవర్లు మహిళల పట్ల చూపిన గౌరవభావాలకు అదే బస్సులో ప్రయాణిస్తున్న తిరుచానూరు యోగిమల్లంకు చెందిన రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ వై.బ్రహ్మం స్పందించి ప్రోత్సాహంగా డీడీలను ఆర్టీసీ డిపో మేనేజర్‌కు పంపినట్లు తెలిపారు. ప్రయాణికులకు ఉత్తమ సేవలందించిన డ్రైవర్లు పి.సురేంద్ర జి.గంగులప్పలకు సదరు డీడీలను డిపో మేనేజర్ చేతుల మీదుగా అందించి వారిని సన్మానించారు. ట్రాఫిక్ సూపర్వైజర్ సంధ్య, ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతలు కాపాడడమే లక్ష్యం: డీఎస్పీ

ప్రజాశక్తి- విజయపురం: శాంతిభద్రతలను కాపాడడమే పోలీసు లక్ష్యమని డీఎస్పీ సయ్యద్ మహ్మద్ హాజీజ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన విజయపురం పోలీసు స్టేషన్ ఆవరణంలో సోమవారం సమావేశం నిర్వహించారు. యువత చెడు వ్యాసనాలకు గురై దారి తప్పుతున్నారని, వారిపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని, తేడా వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం బదిలీపై చిత్తూరు వెళ్ళుతున్న ఎస్ఐ బలరాంను సన్మానించారు. అలాగే బదిలీపై వెళ్ళుతున్న హెడ్ కానిస్టేబుళ్ల చెంయ్య, జనార్ధన్లను, కానిస్టేబుల్ విశ్వను సన్మానించారు. సీఐ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.



మున్సిపల్ ఆఫీసు ఎదుట సిపిఎం ధర్నా


ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఎం ప్రజా చైతన్యయాత్ర సందర్భంగా ప్రజల తెలిపిన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్తా ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 5, 6, 7, 19 వార్డుల్లోని ఆర్‌కె వీధి, టిఎస్ అగ్రహారంలో మౌలిక సదుపాయాలు కల్పించాని కోరారు. అలాగే ఇందిరమ్మ కాలనీ, గడ్డూరుకాలనీ, గంటావూరు కాలనీలోని ప్రధాన రహదరి గుంతలమయంగా మారిందని, ప్రజలు రాకపోకలకు కష్టంగా ఉందని వెంటనే బాగు చేయించాలని కోరారు. కాలనీల్లో వీధిలైట్లు వెలగడం లేదని, మురుగునీటి కాలువలు లేక మురుగు రోడ్లపై ప్రవహిస్తోందని కాలువలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 19వ వార్డులో అంగన్వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. అంగన్వాడీ సెంటర్ లేక మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న నాగమంగళంలో పిల్లలను పంపుతున్నామని అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. నాయకులు ఈశ్వర, రాజా, జయంతి, లక్ష్మయ్య, శ్రీరామయ్య, శేఖర, రత్నమ్మ, సరోజమ్మ కైరునిషా, లలిత, గీత పాల్గొన్నారు.

రేపు పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి రొంపిచర్ల : మండలంలోని ముస్లిం మైనారిటీ సోదరులకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా 26వ తేదీ బుధవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు మైనారిటీ నాయకుడు అల్లాబక్షు తెలిపారు. బండకిందపల్లె, పెద్దగొట్టిగల్లు, రొంపిచర్ల, పెద్దమల్లెల, మోటుమల్లెల, గానుచింత గ్రామాల్లోని మసీదుల్లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముస్లిం మైనారిటీ సోదరులందరూ ఇఫ్తార్ విందును స్వీకరించాలని తెలిపారు.

పండ్ల తోటల సాగుతో ఉపాధి

- అంతర్ పంటలతో లబ్ధి
- పెరుగుతున్న రైతుల ఆసక్తి
- మహిళలే రైతులు..
- కూరగాయలు, పూల తోటలకు గిట్టుబాటు ధర లేమి కారణం

ప్రజాశక్తి - గంగవరం: గంగవరం మండలంలో పండ్ల తోటల సాగు, అంతర్ పంటలతో రైతులు లబ్ధి పొందుతున్నారు. కూరగాయలు, పూల తోటలకు తగిన గిట్టుబాటు ధర లేకపోవడం, రైతుల కుటుంబాల్లో పురుషుల సాయం లేకపోయినా మహిళలే తమ కష్టంపై ఆధారపడి వివిధ పండ్ల తోటల సాగు పై దృష్టి సారించి మంచి లాభాలు ఆర్జించి సాటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు..

పండ్ల తోటల సాగుతో ఉపాధి

గంగవరం మండలంలో జామ, డ్రాగన్ ఫ్రూట్స్, అల్లనేరేడు, మామిడి తోటలపై రైతులు దృష్టి సారించి సాగు చేస్తున్నారు. జామ తోటలను 20 మంది రైతులు 20 నుండి 30 ఎకరాల లోపు, డ్రాగన్ ఫ్రూట్స్ రెండున్నర ఎకరాల్లో ఇద్దరు రైతులు, అల్లనేరేడును పది ఎకరాల్లో ముగ్గురు, మామిడి తోటలను 120 మంది 130 మంది రైతుల వరకు 500 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

అంతర్ పంటలతో లబ్ధి

జామ, డ్రాగన్ ఫ్రూట్స్ తోటలలో అంతర్ పంటగా బంతిపూలు, గులాబీ పూల తోటలు పెంచుతూ రెండు విధాల లబ్ధి పొందుతున్నామని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అందని సబ్సిడీ మొక్కలు

తమకు ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అందించే సబ్సిడీ మొక్కలు అందడం లేదని, అవి తీసుకుని నాటినా నాసి రకంగా వున్నాయని తగిన ఫల సాయం అందించడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా ప్రైవేటు మొక్కలు పెంపకం దార్ల నుండి మంచి నాణ్యత కలిగిన మొక్కలు అధిక ధరలకు వెచ్చించి నాటాల్సి వస్తోందని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వాధికారులు స్పందించి తమకు మంచి నాణ్యత కలిగిన మొక్కలు అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

కూరగాయలు, పూల తోటలకు గిట్టుబాటు ధర లేమి కారణం

కూరగాయలు, పూల తోటల సాగు చేసిన రైతులకు చివరకు పెట్టిన పెట్టుబడి కూడా రాక, మార్కెట్లో గిట్టుబాటు ధర లేక విసిగి పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి చూపుతున్నామని పలువురు రైతులు వాపోతున్నారు. పండ్ల తోటల పెంపకానికి నీటి వసతులు తక్కువ, పెట్టుబడులు తక్కువని, కుటుంబాల్లో పురుషుల పర్యవేక్షణ అవసరం లేకుండా తామే సాగు చేస్తున్నామని మహిళా లు వాపోతున్నారు. అయితే ఈ పండ్ల తోటల వద్దకు ప్రైవేటు వ్యక్తులే వచ్చి తక్కువ ధరకు పండ్లు కొనుగోలు చేసి మార్కెట్లో రెండితల ధరకు అమ్ముకుంటున్నారని, తమకు స్వయంగా ప్రభుత్వం మార్కెట్ సౌకర్యం కల్పించి మంచి గిట్టు ధర కల్పిస్తే లాభాలు బాగా వస్తాయని వాపోతున్నారు.


జామ తోటలో అంతర్ పంటగా వేసిన బంతి


డ్రాగన్ ఫ్రూట్స్ తోటలో అంతర్ పంటగా వేసిన గులాబి తోట

పండ్ల తోటలకు ఖర్చు తక్కువ



ఏడాది క్రితం ఒక ఎకరాలో జామ మొక్కలు పెంచాను..దీనికి లక్ష రూపాయలు ఖర్చు అయింది. ప్రస్తుతం కాపు దశలో ఉన్నాయి.. ఇందులో అంతర్ పంటగా మిరప, బంతిపూలు, కూరగాయలు పంటలు కూడా ఐదు సంవత్సరాల దాకా పండించుకోవచ్చు. ప్రస్తుతం జామ కిలో 40 రూపాయలు చొప్పున పొలం దగ్గరికే వచ్చి కొనుక్కొని వెళుతున్నారు. అయితే వ్యాపారస్తులు మాత్రం 70 నుండి 80రూపాయలు వరకు అమ్ముతున్నారు. ఈ జామతో పాటు పండించిన అంతర్ పంటకు కూడా రాబడి సంవత్సరానికి లక్ష రూపాయలు ఆదాయం వస్తుంది. ఈ పనులన్నీ పురుషుల సాయం లేకుండా మేమే చూసుకుంటున్నాం..

- ప్రమీలమ్మ, రైతు, కొంగోళ్లపల్లి, గంగవరం మండలం.

డ్రాగన్ ఫ్రూట్స్‌కు మంచి డిమాండ్



డ్రాగన్ ఫ్రూట్స్ ఈ ప్రాంతంలో ఎక్కడా లేదు. కర్ణాటకలో వుంది.. అక్కడి నుండి మొక్కలు సేకరించి 50 సెంట్ల భూమిలో డ్రాగన్ ఫ్రూట్స్ పంటను పండించాను.. దీనికి ఐదు లక్షల వరకు ఖర్చు అయ్యింది. ఈ ఫ్రూట్స్ పది సంవత్సరాల వరకు పంట ఇస్తుంది. ప్రస్తుతం మార్కెట్లో డ్రాగన్ ఫ్రూట్స్ కిలో వంద నుండి 120 రూపాయలు వరకు ధర వుంది. అంతర్ పంటగా గులాబీ మొక్కలు నాటాము.. గులాబీ పూలు రోజుకు 20 కిలోల వరకు అమ్ముతున్నాము.. ఈ డ్రాగన్ ఫ్రూట్స్ సంవత్సరంలో రెండు సార్లు పంట ఇస్తుంది. ఈ మొక్కలకు నీటి అవసరం ఎక్కువ ఉండదు..మగవాళ్లు లేకపోయినా మేమే దగ్గరుండి ఈ పంటను చూసుకుంటున్నాం..

- భూషణమ్మ, రైతు, కంచిరెడ్లపల్లి.

క్రైం న్యూస్

సైబర్ క్రైమ్‌ను ఛేదించిన పోలీసులు


రికవరీ చేసిన అమౌంటును చూపుతున్న బాధితుడు

ప్రజాశక్తి - యాదమరి: ఓ సైబర్ క్రైమ్ కేసును మండల పోలీసులు ఛేదించారు. నగదును రికవరీ చేసి బాధితుడు మహమ్మద్ కు అందించారు. పోలీసుల కథనం మేరకు.. యాదమరి మండలం రసూల్ నగర్‌కు చెందిన డి మహమ్మద్ ఆఫీజ్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో సేల్స్ మేనేజర్‌గా చిత్తూరు లోపని చేస్తున్నారు. ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఆయన గుడియాత్తంలో 40 వేల రూపాయలకు కొంత బంగారం నగలను తన క్రెడిట్ కార్డు ద్వారా కొన్నాడని, అదే రోజు రాత్రి సుమారు 10.38 గంటల సమయంలో, తన క్రెడిట్ కార్డ్ ద్వారా రూ.1,12,900 కు అమెజాన్ లో 6 ఐఫోన్ వస్తువులు ఆర్డర్ చేసినట్లు ఆర్డర్ వచ్చి దానికి ఇతని క్రెడిట్ కార్డు ద్వారా అమౌంట్ కట్ అయ్యిందని తెలుసుకుని మహమ్మద్ యాదమరి పోలీసులను ఫోన్ ద్వారా సంప్రదించాడు. అందుకు 1930 కి కాల్ చేసి జరిగిన విషయం చెప్పమని సలహా ఇవ్వడంతో మరుసటి రోజు ఉదయం చిత్తూరు ఎస్పీ సైబర్ సెల్ టీంకు విషయం తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఆ అమౌంటిని హోల్డ్ చేయించి ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం తన అమౌంట్‌ను రిఫండ్ చేయించారు. దీంతో చిత్తూరు ఎస్పీకి, సైబర్ క్రైమ్ సిబ్బందికి, యాదమరి స్టేషన్ సిబ్బందికి, మహమ్మద్ ఆఫీజ్ కృతజ్ఞతలు తెలిపారు. సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని యాదమరి ఎస్ ఐ ఈశ్వర్ యాదవ్ సూచించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -సోమల: విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. సోమల మండలం వళ్లిగట్ల పంచాయతీ ఆగ్రహారం పల్లెకు చెందిన చలపతి (39) అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తితో కలిసి శనివారం రాత్రి తన పొలం వద్దకు వెళ్లారు. అడవి పందులు పంటలపై దాడి చేయకుండా విద్యుత్ తీగలు అమర్చే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదానికి గురై చలపతి అక్కడికక్కడే మృతి చెందారు. వెంటనే విషయాన్ని చలపతి మిత్రుడు గ్రామంలో తెలపడంతో గ్రామస్తులు, బంధువులు సంఘటన స్థలానికి వెళ్లి చలపతి మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ శివశంకర్ సంఘటన స్థలానికి వెళ్లి భార్య దేవిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు పిల్లలు వున్నారు. పోలీసులు దర్యాప్తులో పూర్తి విషయాలు వెల్లడి కావాల్సి ఉంది.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి -బంగారుపాళెం: వేరు వేరు రెండు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలైనట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం రాత్రి మండలంలోని మహాసముద్రం వద్ద ముందు వెళ్తున్న ఆటోను ఈచర్ ఢీకొన్న సంఘటనలో గుండ్ల కట్ట మంచికి చెందిన వెంకటేష్ కుమారుడు ప్రకాష్ గాయాలు కాగా, సోమవారం ఆరగొండ ఫ్లైఓవర్ వద్ద ముందు వెళ్తున్న లారీని అధిగమించబోయి మరో లారీ ఢీకొట్టడంతో లారీ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో మణికి గాయాలయ్యాయి. వీరికి చికిత్స నిమిత్తం బంగారుపాళెం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేపట్టి మెరుగైన చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోనిపంచాయతీలు గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శులకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో రాజేంద్రబాలాజీ సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన తాగునీరు, గృహనిర్మాణశాఖ, ప్రభుత్వ సర్వేలు, వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లోకనాథం, హౌసింగ్ ఏఈ.అశోక్, ఎం సి ఓ సురేష్ బాబు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల పర్యవేక్షణ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా సిఐ శ్రీనివాసంతి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందిని తనిఖీ చేశారు. మండల పరిధిలోని నెల్లెపల్లి మిట్ట జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంతంలో కూడా పర్యటించి పదవ తరగతి పరీక్షల నిర్వహణపై పోలీసుల బందోబస్తును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గోపాల్, మహిళా పోలీస్ సునీత, పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సృజనాత్మకత వెలికితీతకే ఫాంటసీ ఫియస్టా

- ఐడిపిఎస్ చైర్మన్ బి.ఎం దయానిధి



ప్రజాశక్తి- కుప్పం టౌన్ : విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకే ఫాంటసీ ఫియస్టాను నిర్వహించినట్లు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ బి.ఎం దయానిధి తెలిపారు. కుప్పంలో అతి పెద్ద ఫాంటసీ ఫియస్టా కార్నివల్ ను ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. రోబోటిక్ విద్య, ఇంటెలెక్చువల్ ఇంటరాక్షన్, నెక్స్ట్ ఎడ్యుకేషన్ కరికులం ఎక్స్‌పో, 360ళీ సెల్ఫీ స్టిక్, మ్యాజిక్ షో, ఆర్చరీ, గన్-షుఉట్, మాట్లాడే చెట్టు, ఉత్తేజకరమైన కార్నివాల్ ఫన్ కార్యక్రమాలు ఆకట్టుకుంది. కుప్పంలో ఐఐటి, నీట్ కోచింగ్ గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు క్లుప్తంగా వివరించారు. అవసికార్ ఇండియా సహకారంతో మొదటిసారిగా రోబోటిక్స్ విద్యను అందిస్తున్నామన్నారు. మిస్, మిస్టర్ కుప్పం పోటీల్లో సుమారు 80 మంది పాల్గొనగా మిస్టర్ కుప్పం విజేతగా కినర్వ్ వజ్ర, మిస్ కుప్పం విజేతగా ఫహేజా ఫర్వీన్ ను న్యాయాన్ని నేతలు ఎన్నుకున్నారు. డ్రాయింగ్ లో మొదటి బహుమతి జి. కార్తికేయ, రెండవ బహుమతి నందసుక్రీత్, మూడవ బహుమతి ఆరాధ్య గెలుపొందినట్లు తెలిపారు. విజేతలకు ఐడిపిఎస్ డైరెక్టర్ లోహిత కృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ అరుల్ రాజ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్మశానానికి దారి నిర్మాణం


శ్మశాన దారికి రోడ్డు ఏర్పాటును పరిశీలిస్తున్న దృశ్యం


ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీల శ్మశాన వాటిక కు ఎంపిపి నిధులతో సోమవారం సిసి రోడ్డు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. చాలా కాలంగా ఈ శ్మశానానికి ముళ్లపొదల్లో అంత్యక్రియలు నిర్వహించే వారు. ఎస్సీ కాలనీవాసులు దారికి శాశ్వత పరిష్కారం చూపాలని ఎంపీపీ ఎం రెడ్డెప్పను కోరారు. స్పందించిన సర్పంచ్ కొమ్ము వెంకటేష్ సమక్షంలో ఎంపీపీ విధులతో 100 మీటర్ల రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము వెంకటేష్, మండల యూత్ ప్రసిడెంట్ మహేష్, బైరెడ్డిపల్లి ఎస్సీ కాలనీ వాసులు, మండల ఎస్సీ కమ్యూనిటీ మెంబర్లు పాల్గొన్నారు.

పని ఒత్తిడి తగ్గించండి..

ఎంపిడివోకు కార్యదర్శుల వినతి

పజాశక్తి -సోమల: తమకు పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ సచివాలయాలలో పంచాయతీ కార్యదర్శులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న వారు కోరారు. తమకు ఇటీవల కాలంలో ఉదయం ఆరు నుండి పని ఒత్తిడి ప్రారంభమై రాత్రి పొద్దుబోయే వరకు తలియని పరిస్థి ఏర్పడిందని వంటనే పని ఒత్తిడి తొలగించాలని వినతిపత్రం అందించారు. ఈమకు కేటాయించిన 40 యాప్ లలో పనులను తగ్గించాలని కోరారు. వీటిని పై అధికారుల తీసుకెళ్లి వీటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశంకర్, మేనక, మణికుమార్, వెంకటరమణ, మసూద బేగం, ఫయాజ్, ఓం ప్రసాద్, ఆనంద్ పాల్గొన్నారు.

గంగమ్మ జాతర టీ షర్టులు పంపిణీ


టీ షర్టులు పంపిణీ చేస్తున్న దాతలు

ప్రజాశక్తి -పుంగనూరు: పుంగనూరు పట్టణంలో సుగుటూరు గంగమ్మ జాతర పురస్కరించుకొని ఐటీ నిపుణులు బుక్యా భాను ప్రసాద్ నాయక్ తనవంతు సోమవారం యువతకు టీ షర్ట్ లు పంపిణీ చేశారు. గంగమ్మ జాతర టీ షర్ట్ లను జమీందారు కుటుంబీ కులు ఆవిష్కరించారు. అనంతరం పంపిణీ చేశారు.

మాజీ ఎమ్మెల్యే సీకేబాబుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి -చిత్తూరు (యాదమరి) : చిత్తూరు మాజీ శాసనసభ్యులు సీకేబాబు పుట్టిన రోజు సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఉదయం చిత్తూరులోని ఆయన నివాసంలో సీకేబాబుని ఎమ్మెల్యే మురళీమోహన్ పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, సీనియర్ నాయకులు మోహన్ నాయుడు, పూతలపట్టు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

గురుస్వామికి నివాళులు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49. కొత్త పల్లి మిట్టలోని ఓం శక్తి ఆలయ గురుస్వామికి సి రాజా (57) ఆదివారం అనారోగ్యంతో తిరుపతి నారాయణాద్రి హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, గ్రామ పెద్దలు , ఏపీ రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ మాజీ వైస్ ఛైర్మన్, ఎం సి విజయానంద రెడ్డి , మాజీ స్థానిక సర్పంచ్ విజయ బాబు, చంద్రయ్య నాయుడు, భక్తులు పెద్ద ఎత్తున ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

అంగన్‌వాడీలకు శిక్షణ


అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్న అధికారులు

ప్రజాశక్తి -విజయపురం (నగరి): నగరి పరిధిలోని నగరి మున్సిపాల్టీ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఐసిడిస్ ఆధ్వర్యంలో పోషణ్‌బీ, పడాయి బీపై సోమవారం శిక్షణ ఇచ్చామని సిడిపివో కృష్ణ వీణి పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు ఆటపాటలతో విద్యను నేర్పించాలన్నారు. శిక్షణలో ఇచ్చిన విధానంలో అంగన్ వాడీ పిల్లలకు నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఎంపిడివో కృష్ణయ్య, వైద్యాధికారి పద్మప్రియ, అంగన్‌వాడీ సూపరు వైజర్ శంకరమ్మ, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.


ప్రశంసాపత్రం అందుకుంటున్న ఓటేరిపల్లి సర్పంచ్ భగవతి, వైద్యాధికారులు

టీబీ విముక్త పంచాయతీగా ఓటివారిపల్లి

ప్రజాశక్తి - యాదమరి: ప్రపంచ క్షయ వ్యాధి నివా రణ దినోత్సవాన్ని పురస్క రించుకొని యాదమరి మండలం ఓటివారి పల్లి గ్రామ పంచాయతీ ని టీబీ విముక్త పంచాయతీగా గుర్తించారు. ఈ సందర్భంగా ఓటేరుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పత్తిపాటి భగవతి, ఎంఎల్ హెచ్ పి నిర్మల, ఏఎన్ఎం మహేశ్వరి లకు డిఎంహెచ్ఓ సుధారాణి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జిల్లా టీవీ నివారణ అధికారి వెంకట ప్రసాద్ లు ప్రశంసా పత్రం, జ్ఞాపికను జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అందించారు. వారి సేవలను ప్రశంసించారు.

సభ్యత్వ కార్డుల పంపిణీ


సభ్యత్వ కార్డులు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - పలమనేరు: పలమనేరు మున్సి పల్ పరిధిలో టిడిపి నాయకులు వార్డుల వారీగా పార్టీ సభ్యత్వ కార్డులను సోమవారం నుంచి జారీ చేశారు. పట్టణం లోని 26 వార్డుల్లో ఆయా వార్డు ఇన్‌ఛార్జిలు యూనిట్, క్లస్టర్ బూత్ ఇన్‌ఛార్జీలు ఈ పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ, పట్టణ అధ్యక్షులు ఆర్‌బీసీ కుట్టి, ప్రధాన కార్యదర్శి గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజాపీర్, కోటి, మదన్, సురేష్, బాబాజన్, మోహన్ ఉన్నారు.

వేలంపాట ద్వారా రూ 13.75 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-చౌడేపల్లి: మండలంలోని దిగువపల్లి పంచాయతీలో వివిధ వనరులకు నిర్వహించిన వేలం పాటల ద్వారా రూ 13.75, 500 ఆదాయం సమకూరినట్లు ఈవోఆర్డీ కృష్ణవేణి తెలిపారు. సోమవారం దిగువపల్లి సచివాలయంలో నిర్వహించిన వేలం పాటల్లో ఈ మొత్తం సమకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ సచివాలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ కూరగాయలతో ఆరోగ్యం

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలతో ఆరోగ్యం లభిస్తుందని ఐసిఆర్‌పి సౌందర్య అన్నారు. ఏపీసీ యన్‌ఎఫ్ ద్వారా పండించిన కూరగాయలను సోమవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట స్టాల్ ఏర్పాటుచేసి విక్రయించారు. తహశీల్దారు లోకనాథ పిళ్లై, ఎంపీడీవో మోహన్ మురళి ,వ్యవసాయ అధికారి నర్మదా మండల స్థాయి అధికారులకు కూరగాయల స్టాల్ ను ప్రారంభించారు.

శ్రీ ఆరిమాని గంగమ్మ ఆలయ హుండీ లెక్కింపు



ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : మండలం లోని వివి పురం గ్రామ పంచాయతీ ఆరిమాని గంగమ్మ గుడి హుండీ ఆదాయా న్ని సోమవారం ఆలయ నిర్వహణ అధికారి తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనవరి 16వ తేదీ నుండి నేటి వరకు భక్తులు హుండీలో వేసిన కానుకలను పాలక మండలి కమిటీ సభ్యుల సమక్షంలో లెక్కించామని హుండీ ద్వారా 1,20,461 రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ లింగారెడ్డి , వెంకట చలపతి ఆచార్యులు, పాలకమండలి సభ్యులు, జలంధర్ నాయుడు కే యంరవి, వెంకట రమణ సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీహరి, హిమాచలపతిరెడ్డి పాల్గొన్నారు.

సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: బంగారుపాలెం మండలం కేంద్రంలోని భవిత పాఠశాలకు రిహార్డ్స్ సంస్థ సోమవారం భవిత పిల్లలకు క్యారం బోర్డ్, నోటి పుస్తకాలు, రెండు ఫ్యాన్లను డొనేషన్ చేసినట్టు భవిత ఉపాధ్యాయురాలు హిమబిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ కోదండపాణి, ఉపాధ్యాయులు అమ్ములు, సీఆర్పీ సుశీల, ఐ ఈ ఆర్ పి మీరయ్య పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరం: హెచ్ఎం


బహుమతులు అందిస్తున్న కనకాచారి

ప్రజాశక్తి - యాదమరి: విద్యార్థులు విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు అవకాశం ఉంటుందని పాఠశాల హెచ్ఎం హిమబిందు తెలిపారు. వరిగపల్లె ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పిఆర్‌టియు రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ కె కనకాచారి, అతిథులు పాఠశాల కోఆప్షన్ మెంబర్, ఆన్ లైన్ సెంటర్ వరప్రసాద్, పాఠశాల కమిటీ ఛైర్‌పర్సన్ లక్ష్మి, వైస్ ఛైర్ పర్సన్ శోభ విచ్చేశారు. వీరు మూడు వేలు విలువచేసే రైటింగ్ ప్యాడ్స్, క్యారియర్ బాక్స్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, పౌచ్‌లు బాహుమతులుగా, వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు, ఎక్కువ హాజరు నమోదు అయిన విద్యార్థులకు ప్రసంశా పత్రాలు, మధ్యాహ్న భోజన కార్మికులకు, పాఠశాల పరిశుభ్రం చేసే మహిళకు పిఆర్‌టియు తరఫున నగదుగా బహుమతులు అందించినట్లు హెచ్‌యం హిమ బిందు పేర్కొన్నారు. పాఠశాల కమిటీ వారు కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సహోపధ్యాయురాలు ఆఖిలాండేశ్వరి నేర్పించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్, సిబ్బంది నిరూప, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుప్పం న్యాయస్థానాన్ని సందర్శించిన ఎన్‌వి రమణ


స్నాతకోత్సవానికి హాజరైన సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ సోమవారం కుప్పంలో పర్యటించారు. స్థానిక పి ఇ ఎస్ వైద్య కళాశాలలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన కుప్పం బార్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు న్యాయస్థానానికి విచ్చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసి చంద్రప్ప, ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్, అసోసియేషన్ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి, ఘనంగా సన్మానించి, వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు రాష్ట్రాల కూడలిలోని కుప్పం ప్రాంతానికి తాను మొదటిసారి విచ్చేశారు. న్యాయస్థాన భవనం సిటీల అవస్థకు చేరుకున్న పరిస్థితిని గమనించిన ఆయన విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నూతన భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. యువ న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ, జూనియర్ సివిల్ జడ్జి వరుణ్ తేజ, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సిఐ

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సిఐ కత్తి శ్రీనివాసులు అన్నారు. .సోమవారం మండల కేంద్రంలో యువతతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై విద్యావంతులుగా తయారు కాకుండా పోతున్నారని మత్తు పదార్థాల వలన ఆరోగ్యం క్షీణించి పలు సమస్యలకు గురవుతున్నారని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు .మత్తు పదార్థాలు గంజాయి, హెరాయిన్ విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

అనర్హులకు ఇంటి పట్టాలిచ్చారు..

తహశీల్దారుకు ఫిర్యాదు



ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : మండలంలో గతంలో అనర్హులకు ఇంటి పట్టాలిచ్చారని మండల తహశీల్దారుకు సోమవారం వినతిపత్రం అందించారు. మండలంలోని తయ్యూరు పంచాయతీ బసిరెడ్డిపల్లి వద్ద చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి రోడ్డుపక్కన గత ప్రభుత్వంలో జగనన్న గృహకల్ప పథకంలో అనర్హులకు ఇంటి పట్టాలు ఇచ్చారని ఎస్ఆర్ పురం మండలం టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నాగరాజు, తయ్యూరు చెందిన వారు సోమవారం తహశీల్దారు దృష్టికి తీసుకొచ్చారు. ఇచ్చిన పట్టా స్థలంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని మట్టి తరలిస్తున్న దృశ్యాన్ని చరవాణి ద్వారా వీడియోలను తహశీల్దారుకు చూపారు. స్పందించిన తహశీల్దారు లోకనాథ పిళ్లై స్థానిక వీఆర్‌వోలను ఆదేశించారు. ఎన్టీఆర్ కాలనీకి 76 సర్వే నెంబర్ లో 30 సెంట్లు, చొక్కామడుగు అంబేద్కర్ నగర్ కు గతంలో సర్వేనెంబర్97/4 లో సుమారు 40 సెంట్లు శ్మశానానికి స్థలం కేటాయించి కొలతలు తీసి రాళ్లు వేశారని అయితే అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు రాళ్లను తొలగించి ఈ భూమిని ఆక్రమించుకొని ఇందులో టెంకాయ చెట్లు నాటారని ఫిర్యాదు చేశారు.

గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలి: ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

ప్రజాశక్తి-ఐరాల: టిడిపి సంస్థాగత ఎన్నికల ప్రణాళికలో భాగంగా కుటుంబ సాధికార సారధుల నియామకం ప్రక్రియ వేగవంతం చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ పూతలపట్టు నియోజకవర్గ మండల నాయకులను సూచించారు. సోమవారం చిత్తూరు టిడిపి కార్యాలయంలో పూతలపట్టు నియోజకవర్గ యూనిట్ ఇన్‌ఛార్జ్, క్లస్టర్ ఇంఛార్జ్లు, బూత్ కమిటీ సభ్యులు, మండల కమిటీ, టిడిపి నాయకులతో నిర్వహించిన సమావేశానికి పూతలపట్టు ఎమ్మెల్యే అతిథిగా హాజరయ్యారు. మొదట సభ్యత్వ కార్డులను నాయకులకు పంపిణీ చేశారు. టిడిపి అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసు కోవడంతో పాటు, గ్రామ స్థాయిలో మద్దతుదారులను సమీకరించేందుకు కమిటీల ఏర్పాటు గురించి కీలక సూచనలు చేశారు.బూత్ కమిటీ, ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ముఖ్య నేతలు క్లస్టర్ బూత్ కమిటీలు, మండల కమిటీల నాయకులు పాల్గొన్నారు.

క్షయను నిర్మూలిద్దాం..

ప్రజాశక్తి- తవణంపల్లి: మండలంలోని టి పుత్తూరులో సోమవారం క్షయపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మోహన్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా దగ్గు, జలుబు, జ్వరం ఉన్నవాళ్లు క్షయ వ్యాధి పరీక్ష చేయించుకుని స్థానిక ఆస్పత్రిలో పరీక్షలు చేసుకుని నిర్ధారించుకోవాలన్నారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ఆశా వర్కర్లు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండల కేంద్రంలో టీబీపై సోమవారం నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో దీర్ఘకాలిక దగ్గు ఉన్నచో టీబీ పరీక్ష చేసు కోవాలని మండల వైద్యాధికారి లోహిత్ చంగల్ రాయలు అన్నారు. ఆస్పత్రి ప్రధాన వైద్యాధికారి శిరీష, రమేష్ సిబ్బంది రమేష్ బాబు , హరికృష్ణ, భువన, జయచంద్ర ఎంఎల్ హెచ్‌పి లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.


బైరెడ్డిపల్లి: క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీర్థం పరిధిలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పద్మావతి, అరుణకుమార్, హెచ్ఈ కాంతమ్మ , హెచ్ ఎస్ శ్రీదేవి, రాజారెడ్డి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

యాదమరి: యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది యాదమరిలో యదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం సిహెచ్ఓ లక్ష్మీనారాయణ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపరు వైజర్లు


కార్వేటినగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సెల్వరాణి, లక్ష్మీపతి, ఎంఎల్‌హెచ్‌పిలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్వేటినగరం: క్షయ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భువనేశ్వరీ అన్నారు. సోమవారం వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ క్షయ వాధి నివారణ సామాజిక బాధ్యత అన్నారు. దీర్ఘకాలిక దగ్గు, కఫం, లేదా రక్తం రావడం వంటి లక్షణాలు ఉంటే ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పరీక్షలు చేయించుకుని క్షయ లక్షణాలు వుంటే మందులు వాడా లన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీపతి, డాక్టర్ శృతీభాగ్యం, డాక్టర్ గోపినాథ్, డాక్టర్ యూసఫ్ఖాన్, డాక్టర్ మురళీ, డాక్టర్ వీర పాండ్యన్, బిట్టెమ్మ, త్యాగు, ఇతర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



గంగాధర నెల్లూరులో

గంగాధర నెల్లూరు: మండలంలోని గంగాధర నెల్లూరు ఆరోగ్య కేంద్రం నుంచి ప్రపంచ టిబి డే ర్యాలీ డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసులు, సూపర్వైజర్ ధర్మేంద్ర, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సోమల: మండలంలోని కందూరు, సోమల, పెద్ద ఉప్పరపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కందూరు వైద్యాధికారులు విజయలక్ష్మి నీలిమ సోమల వైద్యాధికారులు జయసింహ ప్రదీప్ కుమార్ రెడ్డి, పెద్ద ఉప్పరపల్లి వైద్యాధికారి బాలాజీ సిహెచ్ఓ అమర్నాథ్ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్తూరులో చౌడేపల్లి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి పవన్ కుమార్, సిహెచ్ఓపార్వతమ్మ, పి హెచ్ ఎన్ కృష్ణవేణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: క్షయ దినోత్సవం సందర్భంగా డిస్టిక్ హెడ్ కోటర్స్ హాస్పిటల్ నుండి గాంధీ విగ్రహం వరకు నిర్వహిం చిన ర్యాలీని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ప్రారంభించారు. టీబి ని అంతమొందిస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిటి సుధారాణి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ జి వెంకటప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 70681 వేల మందికి పరీక్షలు చేశామని అందులో 2,531 మందికి క్షయ ఉన్నట్టు గుర్తించామన్నారు. వారికి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 19 టీబీ విముక్త పంచాయ తీలను గుర్తించి ప్రశంసా పత్రాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ విద్యార్థులు, వారి కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.


చిత్తూరు లో

విజయపురం : మండల కేంద్రమైన విజయపురం ప్రాథమి క ఆరోగ్య కేంద్ర ఆవరణలో సోమవారం వైద్య సిబ్బంది ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విష్ణుప్రియ, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రొంపిచర్ల: పులిచెర్ల మండలం కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్షయ నివారణ దినోత్సవాన్ని వైద్యులు జానకి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.